వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలి

- గృహ సారథులు కష్టపడి పని చేయాలి
- ఎమ్మెల్యే తిప్పేస్వామి, ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

మడకశిర(అగళి): రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కోరారు. ఆదివారం అగళిలోని ఆర్కే కల్యాణమండపంలో గృహసారథులు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగడానికి అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగన్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వచ్చే ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఇక నుంచిఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉండాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహేంద్ర, జేసీఎస్ కన్వీనర్ శివన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

'గృహ సారథులే' పార్టీకి రథసారథులు

లేపాక్షి: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత గృహ సారథులపై ఉందని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో మండల కన్వీనర్ నారాయణస్వామి అధ్యక్షతన గృహ సారథులకు శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రతి గృహ సారథి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు వివరించాలన్నారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు, ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని వెల్లడించారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసికెళ్లి చైతన్యం తీసుకు రావాలన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్ ' అనే నినాదాన్ని ప్రజల హృదయాల్లో నాటుకునేలా పని చేయాలన్నారు. ఒక్కో వలంటీర్ పరిధిలో ఇద్దరు గృహ సారథులను నియమించామని, ఒక్కో సచివాలయానికి ఇద్దరు కన్వీనర్లు ఉంటారని తెలిపారు. 2024లో వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ విజయం భుజస్కందాలపై వేసుకోవాలని, అందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు మీకు తోడుగా ఉంటారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందకూడదని, పార్టీకి ఉత్సాహంగా పని చేయాలన్నారు. ఇందుకు తోడుగా మేము ఉంటామని హామీ ఇచ్చారు. టీడీపీ 2014లో రైతులకు రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి పూర్తి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన విషయాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, చంద్రబాబు మోసం చేశారన్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డీ గ్రేడ్‌లో వున్న డ్వాక్రా సంఘాలు ఏ గ్రేడ్‌లోకి తీసుకువచ్చామని తెలియజేయాలన్నారు. రైతులకు రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వర్థనారాయణ, మంజునాథ్, వసుంధర, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, చెలిస్వామి, శంకరప్ప, రామాంజి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌గౌడ్, ప్రభాకర్‌రావు, చంద్రశేఖర్ రెడ్డి, శంకరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి

హిందూపురం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి అన్నారు. ఆదివారం కిరికెర పంచాయతీ బసవనపల్లిలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కులమత వర్గాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధి చేకూర్చుతున్నారని చెప్పారు. 2024లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి, ఎంపీటీసీ కృష్ణవేణి, సింగిల్ విండో డైరెక్టర్ రంగనాథ్, నాయకులు సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, స్టోర్ రమేష్, తిమ్మారెడ్డి, జగదమ్మా, ప్రమీలమ్మ, సుజాత,యాస్మిన్, వనజ, శ్రీనివాస్ రెడ్డి, బాలరెడ్డి పాల్గొన్నారు.

నేడు గృహసారథులకు శిక్షణ

పరిగి(సోమందేపల్లి): పరిగి మండల కేంద్రంలోని బీర లింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి సోమవారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ హాజరవుతారన్నారు.

గుడిబండ: కొంకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల సచివాలయ కన్వీనర్ కె.శివకుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు డాక్టర్ తిప్పేస్వామి, ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు హాజరవుతారన్నారు. మండలంలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

హిందూపురం: మండలంలోని అన్ని సచివాలయ పరిధిలోని గృహసారథులకు స్థానిక ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ హాజరవుతారన్నారు.

రొద్దం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మండల సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పీ రవిశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకరనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

నందకీ అవెన్యూ లేఅవుట్ ప్రారంభోత్సవం



బ్రోచర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ ఇక్బాల్, తదితరులు

హిందూపురం: సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా నందకీ అవెన్యూ లేఅవుట్ హిందూపురం పట్టణ సమీపంలోనే ఏర్పాటు కావడం హర్షణీయమని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. హిందూపురం మండల పరిధిలోని కిరికెర వద్ద నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేత, ప్రముఖ వ్యాపార వేత్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి భాగస్వాములు అమర్నాథ్, అశ్విన్, పుల్లారెడ్డితో కలిసి నందకీ అవెన్యూ లేఅవుట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎ.సుమంత్‌మూర్తి, మాజీ శాసనసభ్యుడు అబ్దుల్ ఘని, కె.టి.శ్రీధర్, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి, వ్యాపారవేత్త నరేంద్రనాథ్, బయోటెక్ ఆనంద్‌రెడ్డి రూరల్ సీఐ కృష్ణా రెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కిరికెర మూర్తి, కౌన్సిలర్ రాఘవేంద్ర, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష



పరీక్షా కేంద్రంలో కూర్చున్న విద్యార్థులు

పెనుకొండ: పట్టణంలో మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ పరీక్షలు ఆదివారం సజావుగా జరిగాయి. రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల నుంచి విద్యార్థులు భారీగా హాజరయ్యారు. డీవైఈఓ రంగస్వామి మాట్లాడుతూ స్థానిక బాలికల ఉన్నత పాఠశాల, సెంట్రల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 264 మంది విద్యార్థులకు గాను 252 మంది, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 246 మంది విద్యార్థులకు గాను 232 మంది విద్యార్థులు హాజరయ్యారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఏ సెంటర్‌లో 240 మంది విద్యార్థులకు గాను 229 మంది విద్యార్థులు హాజరయ్యారు.బీ సెంటర్‌లో 240 మంది విద్యార్థులకు గాను 233 మంది విద్యార్థులు హాజరయ్యారు.

వైభవంగా మిట్టబండ ఆంజనేయస్వామి రథోత్సవం



అలంకరణలో ఆంజనేయస్వామి



రథోత్సవానికి తరలివచ్చిన భక్తులు

మడకశిర: పట్టణంలోని మిట్టబండ ఆంజనేయస్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు సమక్షంలో రథోత్సవాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చారు. తొలుత మిట్టబండ ఆంజనేయస్వామి మూల విరాట్‌ను సర్వాంగసుందరంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఆతర్వాత ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఉంచి పూజలు జరిపారు. భక్తులు రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా వివిధ సంఘాలు అన్నదానం కూడా చేపట్టాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కమిషనర్ ప్రభాకర్‌రావు, కౌన్సిలర్లు, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



మాట్లాడుతున్న ఎన్‌ఎంయూ కార్మిక సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్: జిల్లాలోని ఆరు డిపోల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూధన్‌ను నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మిక నాయకులు కోరారు. పెండింగ్‌లో ఉన్న అలవెన్సులు లీవ్ ఎన్‌క్యాష్ మెంట్ ఇప్పించాలన్నారు. సర్వీసు కండీషన్లను మార్చాలని, పని చేస్తూ చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని విన్నవించారు. కొత్త సర్వీసులు కొనుగోలు చేయాలన్నారు. డీపీటీఓ మదుసూధన్ మాట్లాడుతూ.. సమస్యలను ఉన్నతాకారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లాలోని ఆరు డిపోల్లో సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకూ ఉన్న క్రూ అలవెన్సులను సీఎఫ్‌ఎంఎస్‌లో అప్లోడ్ చేశామన్నారు. ట్రెజరీ వారు ఆమోదించారని తెలిపారు. కార్యక్రమంలో కడప జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీరామ్‌నాయక్, రీజనల్ చైర్మన్ ముత్యాలప్ప, అధ్యక్షుడు అశ్వర్థమయ్య, సెక్రటరీ షెబ్బీర్, ఉపాధ్యక్షుడు రవితేజ, డిపో ప్రెసిడెంట్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష కేంద్రాల తనిఖీ



బైజూస్ ట్యాబ్‌ల వినియోగంపై వివరిస్తున్న డీఈఓ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బీఎస్‌ఆర్ బాలుర ఉన్నత పాఠశాల, కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తనిఖీ చేశారు. అనంతరం బీఎస్‌ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను ఎలా వినియోగించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

అలరించిన సంగీత కచేరి

ప్రశాంతి నిలయం: సత్యసాయిని కీర్తిస్తూ చక్కటి స్వరాలొలికిస్తూ భక్తులు నిర్వహించిన సంగీత కచేరి శ్రోతలను ఆకట్టుకుంది. ఆదివారం ఉత్తర తమిళనాడులోని కాంచీపురం సత్యసాయి భక్తులు సంగీత కచేరి నిర్వహించారు. సత్యసాయి వైభవాన్ని చాటుతూ గంట పాటు నిర్వహించిన కచేరీతో సాయికుల్వంత్ సభా మందిరం మార్మోగింది. అనంతరం భక్తులు సత్యసాయి మహాసమాధికి పూజలు చేశారు.

క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

అమరాపురం: బసవనపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం ఉదయం 10 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరవుతారన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు మండల సమావేశం

రొళ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు ఆదివారం తెలిపారు. ప్రజా ప్రతినిధులతో పాటు మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

జూదరుల అరెస్ట్

పెనుకొండ: పట్టణంలోని బోయగేరిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు ఆదివారం తెలిపారు. వారి నుంచి రూ. 3,500 స్వాధీనం చేసుకుని, జూదరులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి



సెనర్జీ మురగన్ (ఫైల్)

సోమందేపల్లి: గత నెల 27న పాపిరెడ్డిపల్లి వద్ద సిమెంట్ లారీ, కంటైనర్ ఢీకొన్న ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సెనర్జీ మురగన్ (62) ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మరళి తెలిపారు.

సీపీఎస్ రద్దుకు సంకల్ప దీక్ష

హిందూపురం టౌన్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం యూటీఎఫ్ నాయకులు సీపీఎస్ రద్దుకు సంకల్ప దీక్షను చేపట్టారు. ప్రభుత్వం జీపీఎస్ ఆలోచనను విరమించుకోవాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సీపీఎస్‌ను తప్పకుండా రద్దు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, కార్యదర్శి నాగేంద్ర, నాయకులు భూతన్న, బాబు, సీతాలక్ష్మీ, సుధాకర్, మారుతీ, రామకృష్ణ, చెన్నకేశవులు, మహంతి, శ్రీనివాసులు, నగేష్, జేఏసీ తాలూకా అధ్యక్షుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

హిందూపురం టౌన్: స్థానిక సూగురు నుంచి పోచనపల్లికి వెళ్లే మార్గ మధ్యంలో ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో వెళ్తున్న సీపీఐ కాలనీకి చెందిన అంజి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ద్విచక్ర వాహనంలో హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం అతడిని బెంగళూరుకు రెఫర్ చేశారు. అయితే అంజికి ప్రమాదం ఎలా జరిగింది అనే విషయం పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

ఇద్దరికి గాయాలు



గాయపడిన రామన్న

పెనుకొండ రూరల్: పెనుకొండ 44వ జాతీయ రహదారి హరిపురం మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి.
వివరాలు.. కొత్తచెరువు మండలం మరువకుంటపల్లి కి చెందిన రామ్మోహన్,రామన్న ద్విచక్ర వాహనంపై పెనుకొండ వైపు వెళ్తుండగా, ఎదురుగా మరో ద్విక్ర వాహనంపై వెళ్తున్న వెంకటగిరి పాళ్యానికి చెందిన కురుబ నాగేంద్ర ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ముగ్గురినీ అనంతపురం తరలించారు.

పెనుకొండ రూరల్: నాగలూరు బ్రిడ్జి మలుపు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పట్టణ సమీపంలోని ఇస్లాపురానికి చెందిన శబరీష్, దివాకర్ ద్విచక్ర వాహనంపై మడకశిర వైపు నుంచి పెనుకొండకు వెళ్తుండగా అదుపు తప్పికింద పడ్డారు. ఈప్రమాదంలో గాయపడిన వారిని 108 వాహనంలో పెనుకొండ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా మైలార లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

అమరాపురం: మద్దనకుంట గ్రామంలో కురుబల ఆరాధ్య దైవం మైలార లింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కురుబ కులస్తుల విరాళాలతో నూతనంగా స్వామి ఆలయం నిర్మించారు. ఉదయం వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు పూజలు చేసి ఆలయ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కలశ స్థాపన, బ్రహ్మీ ముహుర్తంలో మైలార లింగేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన చేశారు. అనంతరం పూజారులుగా మనోజ్, కోటి, లింగరాజులకు పట్టాభిషేకం చేశారు. అనంతరం గొరవయ్యలు నృత్యం చేస్తూ డొనె సేవ నిర్వహించారు. సాయంకాలం స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానం చేశారు. మండలం నుంచే కాక సమీప కర్ణాటక ప్రాంతాల నుంచి కురుబ కులస్తులు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

వైభవంగా కొల్హాపూరి మహాలక్ష్మి రథోత్సవం



ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

సోమందేపల్లి: మండలంలోని మాగేచెరువులో కొల్హాపురి మహాలక్ష్మి రథోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు రథోత్సవానికి హాజరయ్యారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు.

వైభవంగా శనీశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



అలంకరణలో శనీశ్వరస్వామి

రొళ్ల: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వెలసిన శనీశ్వరస్వామి ఆలయం 35వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున నుంచి స్వామికి సుప్రభాత సేవలు, నవగ్రహారాధన, తులసి పూజ, అంకురార్పణ, అభిషేకం తదితర పూజలు చేశారు. వేదపండితులు ఆలయ ఆవరణలో గణపతి పూజ, కలశ స్థాపన చేసి హోమం నిర్వహించారు. పట్టణ వాసులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తులు స్వామి విగ్రహం ఎదుట నల్లటి నువ్వులు ఉంచి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

రాజీవ్‌గాంధీ నాయకత్వాన్ని బలోపేతం పేద్దాం

హిందూపురం టౌన్: స్వర్ణమ్ భారత్ లక్ష్యంగా అడుగులేద్దామనే కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. సందేశాన్ని ప్రజల్లోకి వ్యాప్తి చేసేందుకు హాత్ సే హాత్ జోడో అభియాన్ అనే కార్యక్రమం చేపట్టారని తెలిపారు.

మడకశిర: దేశంలో బీజేపీకి కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నాయమని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ తెలిపారు. చేయిచేయి కలుపుదాం, రాజీవ్‌గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేద్దాం అనే కార్యక్రమంలో పాల్గొనడానికి మడకశిరకు వచ్చారు. నీలకంఠ కోల్డ్ స్టోరేజీలో డీసీసీ అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రజలను వివిధ రకాలుగా దోచుకుంటోందన్నారు.

కమనీయం.. బ్రహ్మరథోత్సవం



రథం లాగుతున్న భక్తులు



పూజల్లో పాల్గొన్న ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్



ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌కు ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

హిందూపురం పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ తదితరులు స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేయించారు. రథోత్సవం సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున దాతలు అన్నదానం చేశారు. మజ్జిగ, పెసరపప్పు, ప్రసాదం అందజేశారు.

– హిందూపురం: